# కాలినడకన తిరుగుతూ పారిశుద్ధ్యాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ఇంటూరి

- ◆కందుకూరులో మొదటి 4 వార్డుల్లో ఎమ్మెల్యే ఇంటూరి విస్తృత పర్యటన
- ◆పారిశుద్ధ్యంపై స్థానికుల ద్వారా అభిప్రాయ సేకరణ
- ◆సిబ్బంది పనితీరు సరిగా లేదని పలుమార్లు ఆగ్రహం
- ◆పెండింగ్ రోడ్లు,కాలువల నిర్మాణాలకు ప్రతిపాద నలు సిద్ధం చేయాలని ఆదేశం
- ◆ఎమ్మెల్యే పర్యటన పట్ల ప్రజల్లో విశేష స్పందన





**కందుకూరు శిఖర జనసాక్షి:** పొద్దుపొద్దున్నే ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం కందుకూరు మున్సిపాలిటీలో వార్డుల పర్యటనకు శ్రీకారం చుట్టారు. అధికారులు,నాయకులతో కలిసి కాలినడకనవార్డుల్లో కలియదిరుగుతూ ప్రజలతో మమేకమయ్యారు. ప్రతి ఇంటికి వెళ్లి పలకరిస్తూ సమస్యలు తెలుసుకున్నారు.1 నుంచి 4 వార్డుల పరిధిలోని ఉప్పుచెరువు, జనార్ధన కాలనీ, టీఆర్ ఆర్ కాలేజీ పడమర వైపు,బలరామయ్యతోట, ఆర్టీసీ డిపో ఉత్తరం వైపు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు.కొన్ని చోట్ల రోజుల తరబడి సైడ్ కాలువలు శుభ్రం చేయడం లేదని,ఫలితంగా దోమలు,దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు.కాలువలలో నిలిచిన మురుగునీరు,పేరుకుపోయిన చెత్తను ఎమ్మెల్యేకి స్వయంగా చూపించారు. ప్రతి బజారులో మురుగు నీటిపారుదల,శానిటేషన్‌ను ప్రత్యేకంగా పరిశీలించిన ఎమ్మెల్యే మున్సిపాలిటీ సిబ్బందిపై పలుసార్లు ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజల నుంచి ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని,ఎన్నిసార్లు హెచ్చరించినా తీరు మారడం లేదన్నారు.ఇకనుంచి తరచుగా వార్డుల్లో ఆకస్మికంగా పర్యటిస్తానని చెప్పారు.3వ వార్డు ఎన్‌జీఓ కాలనీ భూములు 15 సంవత్సరాలుగా నిషేధిత 22ఏ జాబితాలో ఉంటే,తాను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించిన విషయాన్ని స్థానికులకు ఎమ్మెల్యే గుర్తు చేశారు. సమస్య తీరిపోయినందున,కాలనీలో అన్ని రోడ్లు అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే నాగేశ్వరరావు చెప్పారు.ఆర్టీసీ డిపోలో చెత్త పేరుకుపోయి ఉండడాన్ని ఎమ్మెల్యే గమనించి,డస్ట్ బిన్లు ఏర్పాటు చేసు కోవాలని డిపోమేనేజర్‌కు సూచించారు.అలాగే,డిపో ఉత్తరం వైపు రోడ్డులో సైడ్ కాలవపై ఆక్రమణలను వెంటనే తొలగించాలని మున్సిపల్ కమిషనర్ అనూషను ఆదేశించారు.కొత్తగా భవనాలు నిర్మించుకునే వారికి నోటీసులు ఇచ్చి,వ్యర్థాలను సైడ్ కాలువల్లో వెయ్యకుండా చూడాలన్నారు.4 వార్డుల్లో ఇంకా నిర్మించాల్సిన సీసీరోడ్లు, డ్రైనేజీ కాలువలకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.ఆర్థిక వనరులను బట్టి,ప్రాధాన్యత క్రమంలో ఒక్కొక్కటిగా పూర్తి చేయాలన్నారు.డ్రైనేజీ నిర్మాణాల్లో లెవెల్స్ సక్రమంగా పాటించక పోతే,సదరు కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపులు నిలిపివేయాలని కూడా ఎమ్మెల్యే ఆదేశించారు. స్థానిక నాయకులు ప్రతిరోజు వార్డుల్లో పర్యటిస్తూ, శానిటేషన్ పై దృష్టి పెట్టాలని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా మునిసిపల్ సిబ్బందికి నిర్దేశం చేయాలని ఎమ్మెల్యే సూచించారు.



ఎమ్మెల్యే వెంట మున్సిపల్ కమిషనర్ అనూష,డిఈ గణపతి,పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, నియోజకవర్గ బిజెపి కన్వీనర్ ఘట్టమనేని హరిబాబు, నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు ఉన్నం వీరాస్వామి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, ఏపీఈడబ్ల్యుఐడీ కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర వాణిజ్యభాగం కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర,నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడకొండయ్య,వార్డు అధ్యక్షులు చల్లా మహేంద్ర, పువ్వాడి కోటయ్య,పొడపాటి మాధవ,పార్టీ నాయకులు ముచ్చు వేణు, గడ్డం మాలకొండయ్య, పులి నాగరాజు,చుండూరి శ్రీను,యర్రా మునలయ్య, పువ్వాడి మురళి, మచ్చా మనోహర్, నల్లూరి సూర్యనారాయణ,ముప్పవరపు వేణు, భవనాసివెంకటేశ్వర్లు,పీలాశ్రీను,మంచిరాజు మురళీ మోహన్, సవిడిబోయిన వెంకటకృష్ణ,గుర్రంమధు,షేక్ కాలేషా,సుబ్బరాజు,వడ్డేళ్ళరవిచంద్ర, నందనవనం రామసుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## నూతన సబ్ రిజిష్టర్‌గా ఎంపికైన సురేష్‌ను అభినందించిన ఎమ్మెల్యే



**కందుకూరు శిఖరజనసాక్షి:** కందుకూరు పట్టణంలోని ఆది ఆంధ్రకాలనీకి చెందిన పర్సు సురేష్ ఇటీవల జరిగిన గ్రూప్–2 పరీక్షల్లో ఉత్తమ ఫలితం సాధించి సబ్ రిజిస్టర్‌గా ఎంపికయ్యారు.గతంలో రెవిన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ కష్టపడి ఉద్యోగం సాధించారు.ఈ నేపథ్యంలో శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుని సురేష్ మర్యాదపూర్వకంగా కలవగా,అతనిని ఎమ్మెల్యే సత్కరించి అభినందించారు.నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య,నాయకులు పర్సు నాగేశ్వరరావు, చదలవాడ కోటేశ్వరరావు,ఐజాక్,రామయ్యసురేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## అత్యుత్తమ ఫలితం సాధించిన గురుకుల పాఠశాల విద్యార్థిని చెరుకూరి ఏమిమా

**కందుకూరు శిఖరజనసాక్షి:** బుధవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో లింగసముద్రం మండలం,పెద్దపవని గ్రామంలోని డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాల విద్యార్థిని చెరుకూరి ఏమిమా ఎంపీసీలో 956/1000 మార్కులు పొంది అత్యుత్తమ ర్యాంకు సాధించింది.చెరుకూరి ఏమిమా ప్రభుత్వ గురుకుల కళాశాలలో కష్టపడి చదివి అత్యుత్తమ ఫలితం సాధించటం పట్ల శ్రేయోభిలాషులు స్నేహితులు బంధుమిత్రులు,అభినందనలు తెలియజేశారు.చెరుకూరి ఏమిమా ఉన్నత ఫలితాలు సాధించుటకు సహకరించిన అధ్యాపక బృందానికి,తల్లిదండ్రులైన కందుకూరు ఆదిఆంధ్ర కాలనీకి చెందిన చెరుకూరి కోటేశ్వరరావు,పరిమళలకు అందరూ అభినందనలు తెలిపారు.మంచి ఫలితాలు సాధించిన ఎమీమా భవిష్యత్తులో మరింత ఉన్నతమైన ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలు అందుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.




## ఇంటర్మీడియట్ ఫలితాల్లో టీఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ

**కందుకూరు శిఖర జనసాక్షి:** బుధవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో టీఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు మంచి ఫలితాలను సాధించారని ప్రిన్సిపల్ దాసరిశిరీష తెలిపారు.కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 58శాతం ప్రథమ సంవత్సరం విద్యార్థులు 40 శాతం ఉత్తీర్ణత సాధించారు.ప్రథమ సంవత్సరం విద్యార్థులలో ఎంపీసీలో 470 మార్కులకు గాను 420 మార్కులు షేక్.షబానా, బైపీసీ విభాగంలో 45కు గాను 332 ఎన్ అర్చన,సీఈసీ విభాగంలో 500 గాను 3504 బి.చంద్రశేఖర్,డి.మదన్,ఓఏఎస్‌లో కే.అలేఖ్య 500కు 445 మార్కులు,ఎం పిహెచ్ డబ్ల్యుటీ బ్లెస్సి 500కు 465 మార్కులు సాధించి కళాశాల ప్రథమ స్థానం నిలిశారని తెలియజేశారు.అలాగే ద్వితీయ సంవత్సరం విద్యార్థులలో ఎంపీసీ భాగంలో 1000 మార్కులకు గాను ఎన్ స్పందన 931, బైపీసీ విభాగంలో జి.సుప్రియ 855, సీఈసీ విభాగంలో కే.చరణ్ కుమార్ 806 మార్కులు,హెచ్ఈసీ విభాగంలో సిహెచ్ నాగేంద్ర 848 మార్కులు,ఓఏ ఎస్ విభాగంలో ఎం నందకిషోర్ 950 మార్కులు,ఎంపిహెచ్ డబ్ల్యులోజి.ప్రశాంతి 950 మార్కులు సాధించి కళాశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చారని ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ ఫలితాలు సాధించడంలో సహాయ సహకారాలు అందించిన అధ్యాపక బృందానికి అభినందనలు తెలియజేశారు.కళాశాలలో పౌరశాస్త్రము,చరిత్రలో 100కు 99మార్కులు సాధించిన విద్యార్థులను అధ్యాపకులు వెంకటేశ్వరరావు,సుబ్బారావులు విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.



## గడ్డివాములు దగ్ధం-50 వేలు నష్టం



**మార్కాపురం శిఖర జనసాక్షి:** మార్కాపురం జిల్లా ఎర్రగొండపాలెం మండలంలోని అయ్యాశీ బొట్లపల్లి గ్రామంలో రెండు గడ్డి వాములు దగ్దమయ్యాయి. బుధవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో పశువుల బీడు హఠాత్తుగా మంటలు చెలరేగాయి.పశువుల బీడు పక్కనే దగ్గరలో ఉన్న నాగన బోయిన చిన్న వెంకటసుబ్బయ్య.పల్లె బోయిన చిన్న నాగయ్య ఇద్దరు రైతులకు సంబంధించిన పశువుల మేత గడ్డివాములు పూర్తిగా కాలిపోయి సుమారు 50 వేల నష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు.విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలనే మండల చెలరేగి ఉంటాయని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. యర్రగొండపాలెం అగ్నిమాపక సిబ్బంది సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించి ఊరిలోనికి రాకుండా మంటలను అదుపుచేశారు.దీంతో అగ్నిమాపక సిబ్బందిని అభినందించారు.

## అగ్రహారం సెంటర్‌లో చలివేంద్రం ప్రారంభం




**పొన్నలూరు శిఖర జనసాక్షి:** పొన్నలూరు మండలం అగ్రహారం సెంటర్‌లో పొన్నలూరు వ్యవసాయ శాఖ డీలర్స్ ఆధ్వర్యంలో మీ సేవా కేంద్రం దగ్గర వేసవి చలివేంద్రం సెంటర్‌ని ప్రారంభించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయధికారి వి.రాము మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో ఎల్ నీనో ప్రభావం వలన ఎండ తీవ్రత ఎక్కకువగా జులై వరకు ఉంటుందని, రైతులు, ప్రజలు ఉదయం 10 గం నుండి సాయంత్రం 4గం వరకు అత్యవసర పరిస్థితులలో తప్ప బయటకు రాకూడదని,,కుండ నీటిని త్రాగాలని,డీహై డ్రేషన్ బారిన పడకుండా నిమ్మరసం ఎక్కువ తీసుకోవాలని తెలియజేశారు.అలాగే రోజుకి 5–6 లీటర్లు నీరు త్రాగాలని తెలిపారు. కార్యక్రంలో యూనియన్ బ్యాంకు మేనేజర్ కృష్ణయ్య, బోగానం పాడు విడిఓ (పిఎస్ )సుబ్రహ్మణ్యం, మండలం ఎరువుల డీలర్లు, గ్రామ నాయకులు,కృష్ణారెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

Printed by HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Published by YARAMALA NAGABHUSHANAM, Dr.No.1-9-1,BADEVARIPALEM, VALETIVARI PALEM MANDAL, PRAKASAM, ANDHRAPRADESH - PIN. 523113. RNI : APTEL/26/A1736, E-mail :yaramala786@gmail.com.